క్లుప్తంగా

5నుంచి కౌన్సెలింగ్

ఆదిలాబాద్‌రూరల్: తెలంగాణ గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాలో 2023– 24 విద్యా సంవత్సరానికి ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు టీజీ యూజీసీఈటీ ద్వారా మొదటి దఫాలో ఎంపికైనా విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పుట్ట లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ (హెచ్‌ఈపీ), బీకాం (సీఏ). బీఎస్సీ, బీజెడ్‌సీ, ఎంపీసీ, డాటా సైన్స్ కోర్సులు ఉన్నాయన్నారు. ఈనెల 5 నుంచి 10లోగా కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. వివరాలకు 79010 97689 సంప్రదించాలన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి



పాల కూలింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాపురావు

ఇచ్చోడ: బీఆర్ఎస్ ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్‌యార్డులో విజయ డైయిరీ ఆధ్వర్యంలో పాల కూలింగ్ యూనిట్‌ను ప్రారంభించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పాల ఉత్పత్తిదారులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే ఆదివాసీల అభివృద్ధి



మాట్లాడుతున్న ఏటీడీవో సౌజన్య

ఇచ్చోడ: విద్యతోనే ఆదివాసీలు అభివృద్ధి చెందుతారని ఏటీడీవో సౌజన్య అన్నారు. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం దుబార్‌పేట్‌లో విద్యార్థులు గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించారు. బడీడు పిల్లలను బడికి పంపాలన్నారు. ఆదివాసీ, గిరిజనుల విద్యకోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల ద్వారా విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జీసీడీవో మెస్రం ఛాయ, ఎస్సీఆర్పీ నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయుడు కొడప కోసేరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన



పూజలు చేస్తున్న జెడ్పీటీసీ అనిల్ జాదవ్

నేరడిగొండ: మండలంలోని వాంకిడి గ్రామంలో ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి జాదవ్ బలిరాంలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత మార్గంలో పయనించాలన్నారు. పూజారి శ్రావణ్‌కుమార్ జోషి, సర్పంచ్ అడిగం రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వటసావిత్రి పూజలు



పూజలు చేస్తున్న మహిళలు

సిరికొండ: మండల వ్యాప్తంగా శనివారం వటసావిత్రి పౌర్ణమి సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. రావి ప్రత్యేక పూజలు చేసి, భర్త ఆయురారోగ్యాలతో ఉండాలని ఉపవాసాలతో పంచావృక్షం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

సమావేశాన్ని విజయవంతం చేయండి

బోథ్: ఇచ్చోడ మండల కేంద్రంలో ఈనెల 6న జరిగే నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పసుల చంటి కోరారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సాజిద్‌ఖాన్, పీసీసీ కార్యవర్గ సభ్యులు, యూత్ కాంగ్రెస్, నాయకులు హాజరవుతారని తెలిపారు.



తాంసి: ప్రగతి నివేదిక చదువుతున్న ఏవో రవీందర్



బేల: మాట్లాడుతున్న రోకండ్ల రమేశ్



సిరికొండ: ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు

ఘనంగా రైతు దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు రైతులతో కలిసి ఎడ్లబండ్ల ర్యాలీలు నిర్వహించారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆయా క్లస్టర్ల పరిధిలోని ఏవోలు, ఏఈవోలు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. – సాక్షి, నెట్‌వర్క్



నేరడిగొండ: వాంకిడిలో ఎడ్లబండి ర్యాలీలో పాల్గొన్న జెడ్పీటీసీ



తలమడుగు: ర్యాలీలో పాల్గొన్న జెడ్పీటీసీ



ఇంద్రవెల్లి దోడందాలో..



బోథ్: డప్పు వాయిస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

'ప్రజాధనంతో బీఆర్ఎస్ ప్రచారం'

బోథ్: ప్రజాధనంతో పార్టీ ప్రచారాలు సరికాదని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొర్ల రాజుయాదవ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. రైతుల పట్ల నిజమైన ప్రేమ ఉంటే ఇటీవల వర్షానికి నష్టపోయిన వారిని ఆదుకోవాలన్నారు. ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. జొన్న పంటను ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలన్నారు.

బీఆర్ఎస్ జెండాలు పెట్టడం సరికాదు

బోథ్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లపై బీఆర్ఎస్ జెండాలు పెట్టడం సరికాదని కాంగ్రెస్ నాయకులు పసుల చంటి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అధికారిక దుర్వినియోగం చేస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో పార్టీల జెండాలు ఉండవద్దన్నారు.

'కాంగ్రెస్‌ను గెలిపిస్తే రుణమాఫీ'



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సాజిద్‌ఖాన్, నాయకులు

జైనథ్: కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే ఏకకాలంలో రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ అవుతుందని డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత అన్నారు. శనివారం మండలంలోని ఖాప్రి గ్రామంలో ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ రైతు డిక్లరేషన్, హామీల గురించి ప్రజలకు వివరించారు. రూ. 15వేల రైతుబంధు అందిస్తామని, రూ.500 లకే సిలిండర్ ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదికే ప్రభుత్వశాఖలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగ యువతకు రూ.4 వేల నిరుద్యోగ భృతి, 18 సంవత్సరాలు దాటిన యువతీ, యువకులకు ఎలక్ట్రిక్ స్కూటీలు అందిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంచంద్రరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రైతురాజ్యం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

● ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

జైనథ్: రైతురాజ్యం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో దశాబ్ది ఉత్సవాలకు హాజరయ్యారు. అంతకు ముందు రైతులు ఎడ్లబండి, ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే జోగు రామన్న నాయకులు, అధికారులతో కలిసి కేక్‌కట్ చేశారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జెడ్పీటీసీ తుమ్మల అరుంధతి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ సర్సన్ లింగారెడ్డి, బాలూరి గోవర్ధన్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, తహసీల్దార్ రాఘవేంద్ర రావు, ఏవో వివేక్, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం

● బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



రైతును సన్మానిస్తున్న ఎమ్మెల్యే బాపురావు

బోథ్: బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని రైతువేదికలో రైతు దినోత్సవం నిర్వహించారు. కోరమాండల్ నుంచి ఎడ్లబండ్లతో ర్యాలీగా వచ్చారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుబంధు, రైతుబీమా పథకాలను రైతులకు వివరించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మణ్ సింగ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు జగన్ రెడ్డి, నారాయణ రెడ్డి, తాహెర్ బిన్ సలాం, సర్పంచ్ సురేందర్ యాదవ్, సుభాష్, తహసీల్దార్ అతికోద్దీన్, వ్యవసాయాధికారి వెండి విశ్వామిత్ర పాల్గొన్నారు.

తలమడుగు: తలమడుగు మండలంలోని కజ్జర్ల, సుంకిడి, కుచులపూర్, దేవపూర్, గ్రామంలో నిర్వహించిన ఎడ్లబండి ర్యాలీలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పాల్గొన్నారు. రైతువేదికలో జ్యోతి ప్రజ్వలన చేసి రైతు దినోత్సవాన్ని ప్రారంభించారు. జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి, తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీపీ లక్ష్మిరాజేశ్వర్, సర్పంచ్‌లు వెంకటమ్మ, మహేందర్ యాదవ్, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ఆదిలాబాద్‌అర్బన్: జైనథ్ మండలం నిరాల గ్రామం నుంచి లాండసాంగ్వి వరకు నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యేను ఆర్అండ్‌బీ, నేషనల్ హైవేస్ ఇంజనీరింగ్ చీఫ్ గణపతి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చూడాలని సూచించారు. ఇటీవల తర్నం బ్రిడ్జికి పగుళ్లు వచ్చి రాకపోకలు నిలిచిపోయిన నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఆర్అండ్‌బీ డీఈఈ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్‌రూరల్: జైనథ్, బేల మండలాల బీసీ సంక్షేమ సంఘం కమిటీలను నియమిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవనంలో మాట్లాడారు. బీసీల అభివృద్ధిపై వివిధ కులాలకు చెందిన ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అంజయ్ కుమార్, నర్సాగౌడ్, కామని విఠల్, తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి



బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఉట్నూర్‌రూరల్: మండలంలోని యేంక ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీల ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ముగ్గురు పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించినట్లు ప్రధానోపాధ్యాయుడు గణేశ్ తెలిపారు. అదేవిధంగా యేంక పాఠశాలకు చెందిన విద్యార్థి వినయ్ గురుకులంలో సీటు సాధించడంతో సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు లక్ష్మిబాయి, రమేశ్, రామేశ్వర్, ఉపాధ్యాయులు ధర్మేందర్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆధ్వర్యంలో శనివారం జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు గోపాల్‌సింగ్ తిలావత్ ప్రారంభించారు. ప్రాథమికోన్నత పాఠశాల1 ఆవరణలో సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఉపాధ్యాయులు సురేశ్, మురళి, లత పాల్గొన్నారు.

తాంసి: భీంపూర్ మండలం అంతర్గాంలో శనివారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీకాంత్, సర్పంచ్ బక్కి లలితతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉత్తం, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, అంగన్‌వాడీ టీచర్ పుష్పాంజలి పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌అర్బన్: ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్‌లోని 7వ అంగన్‌వాడీ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చిన్నారులను అంగన్‌వాడీలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కవిత, నేహ, అంజు, తబస్సుమ్, లావణ్య, ఫయిమ్, సీమా పాల్గొన్నారు.

నేరడిగొండ: ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం లఖంపూర్(జి) గ్రామాల్లో లఖంపూర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు అశోక్‌రావు, ఉత్తమ్, సర్పంచ్ జంగు, వీటీడీఏ వైస్ చైర్మన్ ఆత్రం లక్ష్మణ్, ఉపాధ్యాయులు శంకర్, బాపురావు, తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయండి



నార్నూర్: మాట్లాడుతున్న నాయకులు



ఉట్నూర్‌రూరల్: మాట్లాడుతున్న కాంబ్లే బాలాజీ

ఇంద్రవెల్లి: కుమురం భీం జిల్లాలో ఈనెల 6న నిర్వహించే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కాంబ్లే బాలాజీ మాదిగ కోరారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు. మహాసభకు రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు, నాయకులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్: కుమురం భీం జిల్లా కేంద్రంలో ఈనెల 6న నిర్వహించే ఎమ్మార్పీఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు రేగుంట కేశవ్ మాదిగ కోరారు. శనివారం మండల కేంద్రంలోని విజయ్‌నగర్ కాలనీలో మాట్లాడారు. భారీ సంఖ్యలో పాల్గొనాలన్నారు. సమావేశంలో నాయకులు జిల్లెపల్లి నవీన్, మోరే శ్రీకాంత్, రాజ్‌పంగే శంకర్, మైలారం బాలాజీ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ రాక

ఉట్నూర్‌రూరల్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఈనెల 6న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరగనున్న బహిరంగ సభకు హాజరవుతున్నట్లు మహాజన్ సోషలిస్ట్ పార్టీ జిల్లా కన్వీనర్ కాంబ్లే బాలాజీ తెలిపారు. శనివారం ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఉట్నూర్ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాంప్రసాద్, అందారే బాలాజీ, శ్రీను మాదిగ, షేక్ బాబా పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలు

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు జన్మదిన వేడుకలను వైద్యారోగ్య సంఘాలు, తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం డీఎంహెచ్‌వో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, శ్రీధర్, శ్రీకాంత్, రాహుల్, కృష్ణ, హరీశ్, అవినాష్, మహేందర్, వెంకట్‌రెడ్డి, రవీందర్, వెంకట రమణ పాల్గొన్నారు.

క్రీడాకారిణికి ఆర్థిక సాయం

నేరడిగొండ: సాఫ్ట్‌బాల్ జాతీయస్థాయి పోటీలకు నేరడిగొండ మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఆరుషి ఎంపికైంది. శనివారం ఎంఈవో భూమారెడ్డి పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థినికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈనెల 6 నుంచి 10 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లాలో 13వ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు జరగనున్నాయన్నారు. సాఫ్ట్‌బాల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాదవ్ అనిల్, గస్కంటి గంగాధర్‌లు విద్యార్థిని అభినందించారు.

స్టేటస్ సింబల్..

● వాహనాలకు ఫ్యాన్సీ నంబర్లు
● ఖర్చుకు వెనుకాడకుండా సొంతం చేసుకుంటున్న వైనం
● సొసైటీలో ప్రత్యేక గుర్తింపు కోసం తపన



ఫ్యాన్సీ నంబర్ కలిగిన కారు

కైలాస్‌నగర్: ఖరీదైన వాహనం కొనడమే కాదు.. దానికి లక్కీ నంబర్ ఉండాల్సిందేనని పలువురు వాహనదారులు భావిస్తున్నారు. అందుకోసం ఎంత ఖర్చుఅయినా.. వెనుకాడటం లేదు. లక్షలు వెచ్చించి ఫ్యాన్సీ నంబర్లను సొంతం చేసుకుంటున్నారు. దీంతో ఫ్యాన్సీ నంబర్లకు క్రేజ్ ఏర్పడుతోంది. నలుగురిలో స్టేటస్ సింబల్‌గా కన్పించాలన్నా.. ప్రత్యేక గుర్తింపు పొందాలన్నా.. అది తమకున్న వాహనం నంబర్‌తోనే సాధ్యమని చాలా మంది భావిస్తున్నారు. సంఖ్య శాస్త్రం, జ్యోతిశ్యంపై విశ్వాసం ఉండే వ్యక్తులు కొన్ని నంబర్లతో అదృష్టం కలిసి వస్తుందని నమ్ముతున్నారు. ముఖ్యంగా 9999 నంబర్‌కు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఈ నంబర్ కోసం చాలా మంది పోటీపడుతుంటారు. అలాగే 1, 9, 999, 333, 555, 9999, 6666, 2222, 8055, 1111, 3535, 99, 777, 888, 3333, 123, 222, 369, 567, 786, 3456 వంటి ఫ్యాన్సీ నంబర్లను రవాణశాఖ ఆన్‌లైన్‌లో వేలం ద్వారా విక్రయిస్తోంది. నంబర్ ప్రాధాన్యత ఆధారంగా రూ. 10వేల నుంచి 50వేల వరకు ప్రభుత్వ ధరను నిర్ణయిస్తున్నారు. అయితే ఆన్‌లైన్‌లో పోటీ నెలకొనడంతో ఒకోక్క నంబర్ లక్షలకు విక్రయమవుతుంది. దీంతో రవాణశాఖకు సైతం భారీ ఆదాయం సమకూరుతోంది. ఫ్యాన్సీ నంబర్ల ద్వారా సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని భావిస్తున్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారులు, వైద్యులు, ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్లు ఇలా వివిధ వర్గాల వారు తమకున్న ఖరీదైన వాహనాలకు ఫ్యాన్సీ నంబర్ల ఎంచుకుంటున్నారు.

నంబర్ కలిసి వచ్చింది



నా వాహనానికి 9999 నంబర్ కలిసి వచ్చింది. ఇదీ నాలక్కి నెంబర్ కూడా. ఆన్‌లైన్‌లో ఎంతో పోటీ ఉన్నా.. లక్ష రూపాయలు వెచ్చించి నెంబర్ సొంతం చేసుకున్నాను. ఎక్కడికైన వెలితే ఇది ఫలాన వ్యక్తి వాహనం అని సులువుగా తెలిసిపోతుంది.

– దుర్గం శేఖర్, దుర్గం ట్రస్ట్ చైర్మన్, ఆదిలాబాద్

7 నంబర్‌ను అదృష్టంగా భావిస్తుంటా



7 నంబర్ అనగానే చాలామంది ఏడ్చినట్లుగా భావిస్తుంటారు. కానీ ఈనెంబర్‌కు ఎంతో ప్రత్యేకత ఉంది. పెళ్లిలో వేసే ఏడడుగులు, ఏడు వింతలు, ఇంద్రధనస్సు రంగులు, తిరుమల శ్రీవారి ఏడు కొండలు ఇలా చెబితే ఏడు నంబర్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంది. నాకు ఇష్టమైన లక్కీ నంబర్ కూడా 7 కావడంతో రూ.70వేలు వెచ్చించి కొనుగోలు చేశాను.

– ఈరవేణి శివ, రియల్ ఎస్టేట్ వ్యాపారి, సంజయ్‌నగర్

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి



పూజలు చేస్తున్న రాథోడ్ జనార్దన్

నార్నూర్: ఎంపల్లి తండాలోని శ్రీహనుమాన్ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. శనివారం శ్రీహనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి రాజేశ్ మహరాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం రూ. 3 లక్షలతో షెడ్డు నిర్మాణానికి భూమిచేశారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలని సర్పంచ్ రాథోడ్ గోవింద్‌నాయక్‌ను ఆదేశించారు. గ్రామస్తులు ఐక్యతగా ఉండి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ అడే సురేశ్, కనక ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

ఆదిలాబాద్
99516 02888
99122 20764

Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

ఆదిలాబాద్ : కె.రమేష్ - 8019715058
బోథ్ : ఖాజా మొయినోద్దీన్ - 7997958184
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899